క్లుప్తంగా

ఆదిత్యున్ని దర్శించుకున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్



శ్రావణి దంపతులకు జ్ఞాపిక అందజేస్తున్న ఈఓ

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారిని జిల్లా పరిషత్ వైస్ చైర్‌పర్సన్ పాలిన శ్రావణి కుటుంబసమేతంగా శనివారం దర్శించుకున్నారు. ఈవో వి.హరిసూర్యప్రకాష్ గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. కార్య క్రమంలో పాలిన శ్రీనివాసరావు, ఆలయ అర్చకులు ఇప్పిలి ఫణీంద్ర శర్మ, బి.నగేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సాద్వికశ్రీ కుటుంబానికి చేయూత



సాయం అందిస్తున్న శ్రీనివాసరావు

జి.సిగడాం: మండలంలోని మెట్టవలసలో ఈ నెల 21న వీధి కుక్కల దాడిలో పైల సాద్వికశ్రీ మృతి చెందింది. చిన్నారి తల్లిదండ్రులు పైల రాంబాబు, రామలక్ష్మిలకు శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు, అరుణోదయ విద్యాసంస్థల అధినేత గర్లంకి శ్రీనివాసరావు ఓదార్చి రూ.5 వేల ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ కామోజుల ఆరుద్ర సీతారాం, మాజీ సర్పంచ్ డకర రామకృష్ణ, పెద్ది సత్యం, పక్కి ప్రహ్లాద పట్నాయక్, వెంకట సీతారాం, కసుగుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లంపై పట్టు సాధించాలి



సూర్యారావు, కృష్ణచంద్‌లను సన్మానిస్తున్న దృశ్యం

గార: విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే ఆంగ్లంపై పట్టు సాధించాలని జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ని సూర్యారావు, పీపీ, పూర్వపు అధ్యక్షుడు వానకృష్ణ చంద్ అన్నారు. శనివారం తూలుగు ప్రాథమికోన్నత పాఠశాలలో స్పెల్‌బీలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం సూర్యారావు, కృష్ణచంద్‌లను సన్మానించారు. విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించినందుకు సర్పంచ్ కొయ్యాన నాగభూషణం అభినందనలు తెలిపారు.

2న మండల సర్వసభ్య సమావేశం

ఎచ్చెర్ల క్యాంపస్: మే 2న ఉదయం 10.30 గంటలకు ఎచ్చెర్ల మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కుమార్ పట్నాయక్ శనివారం చెప్పారు. ఎంపీపీ మొదలవలస చిరంజీవి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి అధికారులు, ప్రజా ప్రతినిధులంతా హాజరుకావాలని కోరారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



హాకీ టీమ్‌కు క్రీడాదుస్తులు, కిట్లు పంపిణీ చేస్తున్న డీఎస్‌ఏ అధికారులు

శ్రీకాకుళం న్యూకాలనీ: సీఎం కప్ రాష్ట్ర పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు డీఎస్‌ఏ అధికారులు శనివారం కోడి రామ్మూర్తి స్టేడియం వద్ద క్రీడాదుస్తులు, కిట్లను పంపిణీ చేశారు. తిరుపతి వేదికగా మే ఒకటి నుంచి పోటీలు మొదలుకానున్న విషయం తెలిసిందే. కార్యక్రమంలో డీఎస్‌ఏ సీఈఓ బి.వి.ప్రసాదరావు, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎం .సాంబమూర్తి, సలహాదారు పి.సుందరరావు, కోచ్‌లు పాల్గొన్నారు.

మహిళా సాధికారితతోనే సమాజ ప్రగతి



మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్ వనజ

ఎచ్చెర్ల క్యాంపస్: మహిళా సాధికారితతోనే సమాజ ప్రగతి సాధ్యమవుతుందని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విశ్వవిద్యాలయం సోషల్ వర్క్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దంతులూరి వనజ అన్నారు. విశ్వవిద్యాలయం జాతీయ సేవాపథకం యూనిట్-6 ఆధ్వర్యంలో సంత సీతారాంపురంలో శనివారం మహిళల స్వీయరక్షణ, చట్టాలు, మహిళా సాధికారతపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో విద్యా విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జేఎల్ సంధ్యారాణి, పీవో డాక్టర్ గుండ స్వాతి, డాక్టర్ పద్మిని, సర్పంచ్ దుంప అప్పయ్యమ్మ, కార్యదర్శి బి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం నేడు

రణస్థలం: నిర్వహణ పనుల నేపథ్యంలో పైడిభీమవరం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ ఎస్.బయన్నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రారంభోత్సవ శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రులు ధర్మాన ప్రసాదరావు, ఆదిమూలపు సురేష్



వెల్లివిరిసిన ఆనందం



ప్రారంభోత్సవానికి హాజరైన లబ్ధిదారులు, కుటుంబ సభ్యులు

శ్రీకాకుళం సమీపంలోని పాత్రునివలసలోని నిర్మించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన–వైఎస్సార్ జగనన్న ఇళ్లు ఏపీ టిడ్కో గృహ సముదాయం శనివారం ప్రారంభమైంది. మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, మంత్రి ధర్మాన ప్రసాదరావు కలిసి గృహాలను లబ్ధిదారులకు అందజేశారు. సొంతింటి కల ఎట్టకేలకు సాకారం కావడంతో లబ్ధిదారుల్లో ఆనందం వెల్లివిరిసింది.

– శ్రీకాకుళం రూరల్



సొంత ఇంటి వద్ద సెల్ఫీ తీసుకుంటూ..



తొలి పూజ నిర్వహిస్తున్న కుటుంబ సభ్యులు



గ్యాస్ స్టవ్‌పై పాలుపొంగిస్తున్న దృశ్యం

40 ఏళ్లుగా అద్దె కడుతున్నాం



నా భర్త సిరపయ్య సూర్యమహల్ థియేటర్‌లో గేట్‌మెన్‌గా పనిచేస్తున్నారు. 40 ఏళ్లుగా అద్దె ఇంటిలోనే ఉంటున్నాం. ఒక్క రూపాయితో ఈ ప్రభుత్వంలో ఇల్లు తీసుకోవడం చాలా ఆనందంగా ఉంది. మా పేరున సొంతిల్లు రావడం చాలా ఆనందంగా ఉంది. –గొంటి నాయనమ్మ, గొంటివీధి

ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు



ఎన్నో ప్రభుత్వాలను చూశాం. ఈ ప్రభుత్వం మాత్రం ఇచ్చిన మాట నిలబెట్టుకుంది. వైఎస్ జగన్ అన్న మాట ప్రకారమే ఒక్క రూపాయికే మాకు ఇల్లు వచ్చింది. నా భర్త చనిపోయాడు. ఒక పాప ఉంది. కుటుంబ బాధ్యత అంతా నేనే చూసుకుంటున్నాను. 25 ఏళ్లుగా అద్దెలు కడుతున్నాం. ఇల్లు ఇచ్చిన ఈ ప్రభుత్వానికి రుణ పడి ఉంటాం. – కల్యాణి రవణమ్మ, ఆదివారం పేట

మాకో వరం



అద్దె ఇళ్లలో ఉంటూ చాలా అలసిపోయాం. సీఎం వైఎస్ జగన్ దయతో మాకు టిడ్కో ఇల్లు ఒక్క రూపాయికే వచ్చింది. మా సొంతింట్లో నేను నా కుటుంబ సభ్యులతో చాలా సంతోషంగా ఉంటాం. – నడిమెల్ల విజయకుమారి, బావాజీతోట

మెగా పీపుల్స్ సర్వేలో..

జగనన్నకు అపూర్వ ఆదరణ



ప్రజా మద్దతు పుస్తకాల వివరాలు వెల్లడిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

- ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్

రణస్థలం: జగనన్నే మా భవిష్యత్ మెగా పీపుల్స్ సర్వేలో సీఎం జగన్‌మోహన్ రెడ్డికి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించిందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏప్రిల్ 7 నుంచి 7లక్షల మంది వైఎస్సార్‌సీపీ సైనికులు మెగా పీపుల్స్ సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో 94,623 ఇళ్లు సందర్శిస్తే అందులో 62,584 మంది మిస్డ్‌కాల్ చేసి ప్రభుత్వాని సంపూర్ణ మద్దతు తెలిపారని చెప్పారు. రాష్ట్రంలో 1.45 కోట్ల కుటుంబాలు సర్వేలో పాల్గొనగా 1.10 కోట్లకు పైగా మద్దతుగా మిస్డ్ కాల్స్ వచ్చాయని వివరించారు. జగనన్న ప్రభుత్వానికి ప్రజలు చూపిన మద్దతు చరిత్రాత్మకమని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందగా అభిప్రాయాలు వ్యక్తం చేశారని తెలిపారు. కుల వర్గ, రాజకీయాలకు అతీతంగా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా సర్వేలో పాల్గొన్నారని చెప్పారు. ఇందుకు రుజువుగా ప్రజా మద్దతు పుస్తకాలు మీడియా ముందు ఉంచుతున్నట్లు ప్రకటించారు. ప్రజలు సీఎం జగన్‌ను మాత్రమే విశ్వసిస్తున్నారని చెప్పడానికి ఇవే సాక్ష్యమన్నారు. మెగా పీపుల్స్ సర్వే ఫలితాలు చూసి విపక్షాలకు షాక్ కొట్టినట్లయిందన్నారు. కార్యక్రమం విజయవంతం చేసినందుకు జేసీఎస్ ఇన్‌చార్జిలను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు లంకలపల్లి ప్రసాద్, రొక్కం బాలకృష్ణ, మీసాల వెంకటరమణ, మీసాల సీతంనాయుడు, జరుగుళ్ల శంకరరావు, చిల్ల వెంకటరెడ్డి, మీసాల శ్రీనివాసరావు, మూగి శ్రీరాములు, డోల వెంకటరమణ, సనపల నారాయణరావు, ఆబోతుల జగన్నాథం, రణస్థలం మహిళా అధ్యక్షురాలు గురాన మానస పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు



విద్యార్థులను సత్కరిస్తున్న అధ్యాపకులు

జి.సిగడాం: స్థానిక మోడల్ పాఠశాలలో ఇంటర్మీడియెట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ అన్నా శామ్యూల్ లెంక ఆధ్వర్యంలో సన్మానించారు. ఎంపీసీలో ధర్మాన మేఘనాథ్ 450, బైపీసీలో రమణి 411, ఎంఈసీలో ఎల్.తనుజా 410, సీఈసీలో ఎ.వసంత 417 మార్కులు సాధించారు. సెకెండియర్ బైపీసీలో భూపతి ధనుశ్రీ 967, ఎంపీసీలో వెంకటేష్ 963, ఎంఈసీలో కె.యమునాప్రసాద్ 888, సీఈసీలో బి.వెంకటలక్ష్మి 759 మార్కులు సాధించారు. వీరందరినీ ఉపాధ్యాయులు సత్కరించారు.

మాదకద్రవ్యాలకు బానిస కావద్దు



అదనపు ఎస్పీ విఠలేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం రూరల్: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసకావద్దని అదనపు ఎస్పీ టి.పి.విఠలేశ్వరరావు తెలిపారు. శనివారం గురజాడ విద్యాసంస్థల అనుబంధ కళాశాల గాయత్రీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ మేనేజ్‌మెంట్ కంప్యూటర్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి టెక్నోకార్ట్ 2023 కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణగా మెలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కళాశాల అధినేత స్వామినాయుడు మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యసాధనకు అనుగుణంగా పట్టుదలతో చదవాలన్నారు. కార్యక్రమంలో వివిధ డిగ్రీ కళాశాలల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

సంక్షేమంలో దేశానికే ఆదర్శం



నగరప్పాలెంలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: ప్రజా సంక్షేమ పథకాల అమలు చేయడంలో సీఎం జగన్‌మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. రణస్థలం పంచాయతీ బండిపాలెం, నగరప్పాలెం గ్రామాల్లో శనివారం గడపగడపకు– మన ప్రభుత్వం నిర్వహించారు. సంక్షేమ సంక్షేమ పథకాల లబ్ధిని ప్రజలకు వివరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ టొంపల సీతారాం, నాయకులు లంకలపల్లి ప్రసాద్, చిల్ల వెంకటరెడ్డి, రాయపురెడ్డి భుజంగరావు, మహంతి పెదరామినాయుడు, గురాన మానస, పైడి శ్రీనివాసరావు, చిన రామినాయుడు, కిల్లారి రమణ, గొర్లె తిరుపతినాయుడు, గొర్లె అప్పలనర్సునాయుడు, రణస్థలం మాజీ సర్పంచులు కరిమజ్జి భాస్కరరావు, పిన్నింటి లక్ష్మునాయుడు, ఎంపీటీసీ కరిమజ్జి రమణ, నాయకులు చందక రమణ, కరిమజ్జి మహేష్, కలిశెట్టి భద్రయ్య, కెల్ల ఆదినారయణ, కరిమజ్జి రామునాయుడు, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ



మజ్జిగ పంపిణీ చేస్తున్న విజయకుమార్

శ్రీకాకుళం అర్బన్: వేసవిలో ఎండ తీవ్రత నుంచి ప్రయాణికులు, సిబ్బంది తగు రక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజా రవాణా అధికారి ఎ.విజయకుమార్ అన్నారు. శనివారం శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో ప్రయాణికులకు, సిబ్బందికి మజ్జిగ, ఓఆర్ఎస్ ద్రావణాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సౌజన్యంతో పంపిణీ చేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం 1, 2వ డిపోల మేనేజర్లు కె.మాధవ్, కేఎస్ఆర్ శర్మ, అసిస్టెంట్ మేనేజర్లు వి.రమేష్, ఎ.గంగరాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎల్.ఎస్.నాయుడు, ఆర్టీసీ పీఆర్‌వో కె.సుమన్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి



నృత్యం చేస్తున్న విద్యార్థులు

గార: విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకోవాలని సెబ్ అడిషనల్ సూపరింటెండెంట్ వీఎస్ మణికంఠ చందూల్ అన్నారు. శనివారం దీపావళి జంక్షన్‌లోని సాందీపని విద్యాలయం 22వ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఎంఈఓ ఏ. సోమేశ్వరరావు, పాఠశాల కరస్పాండెంట్ అంబటి చక్రధరరావు, సర్పంచ్ గొలివి వెంకటరమణమూర్తి, అంబటి రంగారావు పాల్గొన్నారు.

ముగిసిన సమ్వేథాన్ టెక్నికల్ ఫెస్ట్



విద్యార్థులతో అధికారులు

ఎచ్చెర్ల క్యాంపస్: విద్యార్థులు నిరంతరం కొత్త విషయాలు తెలుసుకోవాలని శ్రీకాకుళం రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (శ్రీకాకుళం ట్రిపుల్ ఐటీ) డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు అన్నారు. ఎస్ఎంపురం ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన సమ్వేథాన్ టెక్నికల్ ఫెస్ట్–2023 ముగింపు కార్యక్రమం శనివారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ప్రాజెక్టులు ప్రదర్శించారు. అనంతరం పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఎల్.సుధాకర్‌బాబు, పరిపాలన అధికారి మునిరామకృష్ణ, డీన్ ఆఫ్ అకడమిక్ కొర్ల మోహన్‌కృష్ణ చౌదరి పాల్గొన్నారు.

వేసవి శిక్షణ శిబిరాలను వినియోగించుకోవాలి



ఎచ్చెర్ల: మాట్లాడుతున్న గ్రంథాలయాధికారి చంద్రశేఖరరావు



లావేరు: అవగాహన కల్పిస్తున్న గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు

ఎచ్చెర్ల: విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వేసవి శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ధర్మవరం శాఖా గ్రంథాలయాధికారి ఎం.చంద్రశేఖరరావు తెలిపారు. శుక్రవారం ధర్మవరంలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి ఉపాధ్యాయుల సమక్షంలో వేసవి శిక్షణా శిబిరాల ప్రాధాన్యతను వివరించారు. మే 8 నుంచి ప్రారంభమయ్యే వేసవి శిబిరాలకు విద్యార్థులంతా హాజరుకావాలని కోరారు. నచ్చిన కథలను, పుస్తకాలను చదువుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కల్యాణి, ప్రసాద్, వెంకటరావు, రాంబాబు, రఘునాథరావు, హరికృష్ణ, శ్రీనివాసరావు, రామ్మోహన్, జయరాం, ఇందుమతి, గ్రంథాలయ సహాయకులు బి.సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి వేసవి శిక్షణ శిబిరాలు

లావేరు: మురపాక, లావేరు గ్రంథాలయాల్లో మే 8 నుంచి జూన్ 16 వరకు జరిగే వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని లైబ్రేరియన్ మురపాక శ్రీనివాసరావు కోరారు. ఆయా గ్రామాల్లో శనివారం వేసవి శిక్షణ శిబిరాల ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు అరుణ, వసంతలక్ష్మీ, ఉపాధ్యాయులు బాలరాజు, వేణుగోపాలరావు, గ్రంథాలయ సహాయకుడు పి.షణ్ముఖరావు, ఎ.గడ్డెయ్య పాల్గొన్నారు.

బొంతలకోడూరులో జగనన్నే మా భవిష్యత్



కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: బొంతలకోడూరులో శనివారం జగనన్నే మా భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లు అతికించి ప్రచార కరపత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. సర్పంచ్ పంచిరెడ్డి రాంబాబు, ఎంపీటీసీ మాడుగుల జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెయిన్స్‌లో విద్యార్థుల జోరు



కళాశాల టాపర్లతో శ్రీచైతన్య డీన్, ఏజీఎం, ప్రిన్సిపాల్ తదితరులు

శ్రీకాకుళం న్యూకాలనీ: జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీకాకుళం శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని విద్యాసంస్థల డీఎన్ కె.మురళీధర్, ఏజీఎం నర్సునాయుడు అన్నారు. ఈ మేరకు శనివారం జిల్లా కోర్టు సమీపంలోని ఉన్న శ్రీచైతన్య కళాశాలలో టాప్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులను, తీర్చిదిద్దిన లెక్చరర్లను, సిబ్బందిని అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్.కృష్ణ, తదతరులు పాల్గొన్నారు.

నారాయణ విద్యార్థుల జోరు..

జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో శ్రీకాకుళం నారాయణ విద్యాసంస్థకు చెందిన విద్యార్థులు హవా కనబర్చారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో 211, 743, 1110, 3003, 7284, 7398 వంటి మంచి ర్యాంకులతోపాటు ఉత్తమ పెర్సంటైల్ సాధించారని నారాయణ విద్యాసంస్థల ఏజీఎం బి.తిరుపతిరావు తెలిపారు. మెయిన్స్‌లో రాణించిన విద్యార్థులను డీఎస్ ఆర్.మణికుమార్‌తో కలిసి ఆయన అభినందించారు.

మాస్టారు మృతి తీరని లోటు

శ్రీకాకుళం అర్బన్: సామాజిక సేవకుడు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు శాసపు అప్పలనాయుడు మృతి కుటుంబానికి, వాకర్స్ సంస్థలకు తీరని లోటని స్టార్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకుడు గేదెల ఇందిరా ప్రసాద్ అన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో శనివారం స్టార్ వాకర్స్ క్లబ్ సలహాదారు, రిటైర్డ్ ఉపాధ్యాయులు అప్పలనాయుడు సంతాప సభను క్లబ్ అధ్యక్షుడు శాసపు జోగినాయుడు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో వాకర్స్ ప్రతినిధులు గుడ్ల సత్యనారాయణ, గోళీ సంతోష్, గోళీ ఉమామహేశ్వరరావు, జామి రాధాకృష్ణ, అంకడాల తవిటన్న పాల్గొన్నారు.

మున్సిపల్ లైసెన్సుడు ఇంజినీర్లను ఆదుకోవాలి



మున్సిపల్ మంత్రికి వినతిపత్రం అందిస్తున్న ఎల్‌టీపీలు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): తమకు వృత్తి, జీవన భద్రత కల్పించాలని మున్సిపల్ లైసెన్సుడు ఇంజినీర్లు మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ను కోరారు. టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవానికి జిల్లాకు విచ్చేసిన మంత్రిని లైసెన్సుడు ఇంజినీర్ల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, రాష్ట్ర ఎల్బీపి వెల్ఫేర్ అసోసియేషన్ ఈసీ మెంబర్ముని శ్రీనివాసరావుతో కలిసి సభ్యులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రితో మాట్లాడుతూ డాక్టర్లు, లాయర్ల మాదిరిగా లైసెన్సుడు ఇంజినీర్లకు కూడా ఐదేళ్లకోసారి లైసెన్స్ ఉచితంగా రెన్యువల్ చేయాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌తో పాటు మంత్రి ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ ఇంజనీర్లకు న్యాయం చేస్తామన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దుంగ సుధాకరరావు, సెక్రటరీ ఎమ్మెస్ విజయ్‌కుమార్, ట్రెజరర్ డి.వి.ఎస్ రమేష్, అసిస్టెంట్ ట్రెజరర్ పృథ్వీ, మెంబర్లు కోరాడ దిలీప్, పప్పల దిలీప్ పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

కుళాయిలకు మోటార్లు పెడితే చర్యలు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): కార్పొరేషన్ విలీన పంచాయతీలతో కలుపుకొని 50 డివిజన్లలో వేసవి దృష్ట్యా నీటి ఎద్దడి నివారణలో భాగంగా వ్యక్తిగత నీటి కుళాయిలకు మోటార్ల ద్వారా నీటి చౌర్యం చేయరాదని కమిషనర్ చల్ల ఓబులేసు సూచించారు. ఈ మేరకు శనివారం ప్రకటన విడుదల చేశారు. కార్యాలయ సిబ్బంది తనిఖీ చేస్తారని, నీటిచౌర్యానికి పాల్పడితే రూ.5వేలు అపరాధ రుసుం, కుళాయి కనెక్షన్ తొలగిస్తామని స్పష్టం చేశారు. రెండో సారి పట్టుబడితే కనెక్షన్ శాశ్వతంగా తొలగిస్తామన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ఎచ్చెర్ల క్యాంపస్: అర్హులందరికీ సంక్షేమ పథకాలు చేరాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఎచ్చెర్ల మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ సచివాలయ సంక్షేమ, విద్యా సహాయకులతో శనివారం సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు మాడుగుల మురళీధర్ బాబా, బొడ్డేపల్లి సుధాకర్, నేతింటి సత్యనారాయణ పాల్గొన్నారు.

అనాథలకు బ్యాగుల వితరణ

శ్రీకాకుళం న్యూకాలనీ: నగరంలోని ఎల్ఐసీ కార్యాలయం పక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం శాంతా అనురాగ నిలయంలోని అనాథలకు లంచ్‌బాక్స్ బ్యాగులు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ బి.ఎస్.చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్, ఎన్ఎస్ఎస్ పిఓ మజ్జి శ్రీనివాసరావు, వలంటీర్లు పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

శ్రీకాకుళం పాతబస్టాండ్: గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర సెక్రటరీ జనరల్, ఆర్టీసీ ఈయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పలిశెట్టి దామోదర్‌రావు డిమాండ్ చేశారు. ఏపీ అమరావతి జేఏసీ ఉద్యమంలో భాగంగా శనివారం రెవెన్యూ వసతి గృహం వద్ద నిరసన వ్యక్తం చేశారు.

మన్ కీ బాత్ విజయవంతం చేయాలి

శ్రీకాకుళం న్యూకాలనీ: ప్రధాని మోదీ మన్ కీ బాత్ 100వ ఎపిసోడ్‌ను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పైడి వేణుగోపాలం పిలుపునిచ్చారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి శవ్వాన ఉమామహేశ్వరి ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఆదివారం ఉదయం 11.30 కి తెలుగులో దూరదర్శన్ యాదగిరి చానల్‌లో మన్ కి బాత్ లైవ్ ప్రసారం అవుతుందన్నారు.

ఇంటి పన్నుపై 5 శాతం రిబేట్‌కు నేడే ఆఖరి రోజు

శ్రీకాకుళం (పీఎన్‌కాలనీ): 2023–24 ఆర్థిక సంవత్సరానికి ఇంటిపన్నులు, ఖాళీ స్థలం పన్నులు ఏప్రిల్ 30లోగా చెల్లిస్తే 5శాతం రిబేట్ దక్కుతుందని కమిషనర్ చల్ల ఓబులేసు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం సెలవు అయినప్పటికి కౌంటర్లు తెరిచే ఉంచుతామని పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.సిడిఎంఎ.ఏపి.జివొవి.ఇన్‌లో కట్టుకోవచ్చని సూచించారు.

తల్లిదండ్రులు సహకరించాలి

ఎచ్చెర్ల: పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ముద్దాడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మణిపాత్రుని నాగేశ్వరరావు కోరారు. శనివారం నిర్వహించిన తల్లిదండ్రుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న విద్యాసంబంధిత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జి.సిగడాం: ప్రైవేటు, కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్య అందిస్తున్నట్లు ఎంఈఓ అరసాడ రవి అన్నారు. శనివారం కొత్తపెంట ప్రాథమికోన్నత పాఠశాలలో హెచ్‌ఎం మజ్జి మదన్‌మోహన్ అధ్యక్షతన తల్లిదండ్రుల కమిటీ సమావేశం నిర్వహించారు.